అండర్-13 బ్యాడ్మింటన్ రాష్ట్ర జట్టు కోచ్‌గా రామకృష్ణ

రామకృష్ణను అభినందిస్తున్న పుల్లెల గోపిచంద్

మిర్యాలగూడ, నవంబర్ 4 : ఈ నెల 21 నుంచి 24 వరకు ఒడిషాలో జరిగే జాతీయస్థాయి సబ్ జూనియర్(అండర్-13) బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ జట్టుకు కోచ్‌గా మిర్యాలగూడకు చెందిన ఎం.రామకృష్ణ ఎంపికైనట్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారావు, రంగారావు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ రామకృష్ణను ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, కోచ్ పుల్లెల గోపీచంద్ అభినందించినట్లు చెప్పారు. రామకృష్ణ బ్యాడ్మింటన్ రాష్ట్ర జట్టుకి కోచ్‌గా ఎంపిక కావడంపై అసోసియేషన్ మిర్యాలగూడ అధ్యక్షుడు పి.నవీన్, ఉపాధ్యక్షుడు కె.సాయిబాబా, ఎం.సికిందర్‌రెడ్డి, సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, కె.నాగేందర్, లక్ష్మణ్, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

మిర్యాలగూడ ఎమ్మెల్యేగా భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ వేములపల్లి మండలాధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

వేములపల్లి, నవంబర్ 4 : రాబోయే ఎన్నికల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యేగా నల్లమోతు భాస్కర్‌రావును మరోమారు అత్యధిక మెజార్టీతో గెలిపించి, నియోజకవర్గ అభివృద్ధిని కొనసాగించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో మిర్యాలగూడ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందడంతో పాటు ప్రతి గ్రామానికి రోడ్డు వసతి, సాగు నీటికోసం లిఫ్టులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపిస్తే మిగిలిన అభివృద్ధి పనులు పూర్తయి ప్రజలకు మేలు కలుగుతుందని స్పష్టం చేశారు. ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని, కేసీఆర్ మూడుసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED BDS DOCTORS
కోదాడ, హుజూర్‌నగర్, జగ్గయ్యపేటలోని ప్రఖ్యాత డెంటల్ హాస్పిటల్‌లో పనిచేయుటకు BDS డాక్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన శాలరీ ఇవ్వబడును. వివరాలకు సంప్ర॥9966108455 & 9160782031.
NLG-

WANTED
★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

WANTED
★*హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం॥లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

PLOT FOR SALE
★DTCP & RERA అప్రూవ్డ్ భువనగిరి-నల్గొండ హైవేకు ఆనుకొని RRR & న్యూ స్టేట్ హైవేకు అతి దగ్గరలో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లు కలవు. 9010054236.
NT-320730

BUSINESS OFFER
★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

PLOT FOR SALE
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

WANTED
★రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఫుల్ 4 లైన్ క్లాసిఫైడ్‌కు 200/-
ఫుల్ అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ
సర్లగూడెం : 9182777626 | సర్లగూడెం : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | ఉమ్మడి నల్గొండ : 9182777630 | యాదగిరిగుట్ట : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | భువనగిరి : 9182777630 | తిరుమలగిరి : 9182777630

ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- నియోజకవర్గంలో ప్రతి తండాకు రోడ్డు వసతి
- సీఎం కేసీఆర్ పాలనలో గడప గడపకూ సంక్షేమ ఫలాలు
- రైతు వ్యతిరేక కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలి
- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ మండలం అన్నారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 4 : సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని.. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోమారు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని జప్తివీరప్పగూడెం, భల్లూనాయక్‌తండా, సీత్యాతండా, బి.అన్నారం, జటావత్ తండా, ధీరావత్‌తండా, సామ్యాతండా, తుంగపహాడ్, లావూడితండా, గోగువారిగూడెం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి, మిర్యాలగూడ నుంచి తడకమళ్ల వరకు డబుల్ రోడ్డు, వీటీపాలెం నుంచి జప్తివీరప్పగూడెం మీదుగా అన్నారం వరకు డబుల్ రోడ్డు, కిష్టాపురం నుంచి దామరచర్ల మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు, కొత్తగూడెం నుంచి దిలావర్‌పూర్ వరకు డబుల్ రోడ్డు వేయించినట్లు చెప్పారు. గ్రామాల్లో మట్టి రోడ్లుగా ఉన్న అంతర్గత రోడ్లను సీసీగా మార్చినట్లు పేర్కొన్నారు. గతంలో కేశవాపురం రోడ్డు గుంతలమయంగా మారి ఆర్టీసీ బస్సులు రాక ప్రజలు ఇబ్బందులు పడ్డారని, నేడు కొత్తగా నిర్మించిన రోడ్డుపై నూనె పోసి ఎత్తుకొనేలా తళుక్కుమంటున్నాయని పేర్కొన్నారు. గతంలో రోడ్లు లేక గిరిజన బిడ్డలు అష్టకష్టాలు పడ్డారని.. తాను ఎమ్మెల్యే అయ్యాక అన్ని తండాలను కలుపుతూ తారు రోడ్డు వేయించానని, రవాణా సౌకర్యం మెరుగు పడడంతో తండాల భూములకు సైతం మంచి డిమండ్ వచ్చిందని ఎమ్మెల్యే చెప్పారు.

భాస్కర్‌రావును గెలిపించాలని సీత్యాతండాలో వృద్ధురాలిని కోరుతున్న నల్లమోతు సిద్ధార్థ

అభివృద్ధిపై ప్రజల్లో చర్చ పెట్టాలి

మిర్యాలగూడ నియోజక వర్గంలో 2014 కంటే ముందు గ్రామాలు, పట్టణాల్లో ఉన్న పరిస్థితులు, నేటి పరిస్థితులు, జరిగిన అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామాల్లో ప్రజల్లో చర్చ పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. మిషన్‌భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం మెరుగుదలకు తీసుకున్న చర్యలు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పల్లె, పట్టణాల్లో సీజనల్ వ్యాధులు తగ్గుముఖం పట్టాయన్నారు. రైతుల ప్రయోజనార్థం రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా, నిరంతర విద్యుత్ అందిస్తున్నదని పేర్కొన్నారు. కంటి వెలుగు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ముఖ్యంగా వృద్ధులకు ఎంతో ప్రయోజనం చేకూరిందన్నారు. కల్యాణలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం అందించిన సాయం ఎంతో మంది నిరుపేద తల్లిదండ్రుల బిడ్డల పెండ్లికి ఉపయోగపడ్డాయన్నారు. ప్రభుత్వం గురుకులాలు ఏర్పాటు చేయడం వల్ల నిరుపేద విద్యార్థులకు సైతం కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందన్నారు. మరింత అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.

రైతు వ్యతిరేక కాంగ్రెస్‌ను ఓడించాలి

కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి అని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. ఆ పార్టీ నాయకులు సాగుకు కేవలం మూడు గంటల విద్యుత్ చాలని, మరొకరేమో రైతుబంధు అవసరం లేదని చెబుతున్నారని తెలిపారు. రైతువ్యతిరేక విధానాలతో మీ ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. రైతును రాజుగా చేసిన సీఎం కేసీఆర్‌కు రైతులు అండగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు ఏడుకొండలు, మాజీ ఎంపీపీ పేలప్రోలు తిరుపతమ్మ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్ష, ఉపాధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, పూసపాటి రాజాలు, ప్రధాన కార్యదర్శి ఇర్కె ప్రసాద్, ఎంబీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు నల్లమోతు సిద్ధార్థ, మార్కెట్ డైరెక్టర్ చలికం యాదగిరి, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జప్తి వీరప్పగూడెంలో కోలాటాలతో ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు స్వాగతం పలుకుతున్న స్థానికులు

బీఆర్ఎస్‌లో 50 కుటుంబాల చేరిక

మిర్యాలగూడ రూరల్ : మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన గడగోజు ఏడుకొండలు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ దాసరి నరేశ్, టీడీపీ, కాంగ్రెస్ నాయకులు నిమ్మగడ్డ కిరణ్, యానాల యశ్వంత్‌రెడ్డి, షేక్ షఫీతో పాటు పలువురు కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా రైతుబంధు సమితి అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ ఆకువర్తి గణేశ్, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ, చిలుక విద్యాసాగర్, మట్టయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు